# మందు

పరాత్పరరావుగారికి మనసు పాడైపోయింది. ఆయన చాలా కోపంగాను, చిరాకుగాను, అసహనంగాను, అసంతృప్తిగాను ఉన్నాడు.

మనసు పాడైపోవడమన్నది మనుషులందరికీ చాలా సహజమైన విషయం.

మొగుడు సినిమాకి తీసికెళ్ళనంటే పెళ్ళానికి మనసు పాడైపోతుంది. సాయంత్రం పేకాటకి డబ్బుల్లేకపోతే మొగుడుకి మనసు పాడైపోతుంది. తండ్రి ఎస్కర్షన్‌కి వెళ్ళొద్దంటే పయసులో ఉన్న కుర్రాడికి మనసు పాడైపోతుంది. తను వేసుకున్న లోనెక్ జాకెట్‌వైపు ఎవరూ తేరి పారిచూడకపోతే ఓ 'అమ్మడి' మనసు పాడైపోతుంది.

మనసు ఉండాలే కాని అది పాడైపోడానికి రకరకాల కారణాలుంటాయి.

పాడైపోయిన మనసుకి స్వస్థత చేకూరాలంటే ఏం చెయ్యాలి?- అన్నది ఆ మనుషుల వ్యక్తిత్వాల పైన వారి పరిసరాలపైన, అలవాట్లపైన వారి ఆర్థిక స్థితిగతులపైన, ఆధారపడి ఉంటుంది.

**వీరభద్రరావ్ పమ్మి**

మా స్నేహితుడొకాయన మనసు బావుండకపోతే మంచి పుస్తకం చదువుకుంటాడు. మా చుట్టాలావిడ మనసు పాడైపోయినప్పుడు ముసుగ్గుదన్ని ఓ ఇరవైగంటలు నిద్రపోతుంది. మా స్నేహితుడి తండ్రి మనసు బాగుపడ్డానికి తుప్పు తుప్పు కింద మందు కొట్టేస్తాడు.

మనసు పాడయిపోయిన వాళ్ళనిపరిశీలిస్తే- ఒక విషయం స్పష్టమౌతుంది- అదేమిటంటే మనసు పాడయి పోయినప్పుడు ఏదో అపక్రమమైనపని చేసి తృప్తి పడతారు.

ఓ ప్రముఖ హాలీవుడ్ నటి మూడ్ బావుండకపోతే ఊరికే తిండితినే సేదటి-తినేసి బాగా లావెక్కి- పోవాలన్నది ఆవిడ ఉద్దేశ్యం.

జాగ్రత్తగా గమనిస్తే ఇందులో ఒక కిటుకు కనిపిస్తుంది.

ఏవో పరిస్థితులవల్లో, చుట్టూ ఉన్న మనుషులవల్లో, సమాజంవల్లో మనసు పాడైపోవడం జరుగుతుంది. మిగిలిన మనుషులమీదో, సమాజంమీదో 'కక్ష' తీర్చుకోడంవల్ల మనసు కుదుట పడుతుంది. అది అన్ని సందర్భాల్లోను సాధ్యపడదు. కాబట్టి- తనమీద తానేకక్ష తీర్చుకోడం; ఉపశమనం పొందడం జరుగుతుంది.

ఇదోరకం 'సైకాలజీ' అనుకుంటాను.

పరాత్పరరావుగారికి మనసు బాగా పాడైపోయింది దానికా్కరణం లేకపోలేదు. తగినంత కారణం లేకుండా మనసుని పాడైపోయేచ్చేంత సమయం, ఓపిక ఆయనకుండవు.

పరాత్పరరావుగారు పుట్టుకతోనే నోట్లో వెండి చెంచాతో పుట్టారు. ఆయన బాగా చదువుకున్నారు. ఆయనకి పోతె దంత దైవభక్తి కూడా ఉంది.

పాతికేళ్ళు నిండగానే ఆయన, తండ్రిగారి వ్యాపారంలోకి దిగారు. కొద్దికాలంలోనే ఆయన వ్యాపారంలోని మెలకువలన్నీ తెలుసుకున్నారు. ఆయనకి తెలియని విషయం లేదు. ఆయన చదవని సబ్జెక్ట్ లేదు.

అంతేకాదు- ఆయనకు బోలెడన్ని మంచి సరదాలున్నాయి- ఆయనకి శాస్త్రీయ సంగీతం ఇష్టం. మంచి బట్టలు కట్టుకోవడం, ఖరీదైన ఉంగరాలు పెట్టుకోడం, రకరకాల కార్లు కొనడం.........

ఆయనకి గొప్పగొప్ప సరదాలు చాలా ఉన్నాయి. ఇప్పుడ టే కుదిరి చావకం లేదుగాని- పూర్వం ఆయనకి అనేక సాహితీ, సాంస్కృతిక సంస్థల్తో సంబంధాలుండేవి.

పరాత్పరరావుగారికి ఆరేడు పెద్ద వ్యాపార సంస్థలున్నాయి. మంచి మేడుంది. అనేక ఇళ్ళ స్థలాలున్నాయి. కోట్లకొలది డబ్బు, ఆస్తిపాస్తులు ఉన్నాయి. అన్నిటికీమించి గొప్ప ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం ఉన్నాయి. వ్యాపారంలో చిన్న పెద్ద శత్రువులున్నారు.

ఆయనకి ధర్మరాజులా బతకడం ఇష్టంలేదు. భీముడిలా బతకాలని ఆయన ఆశయం.

పరాత్పరరావుగారికి చిన్న చిన్న వ్యసనాలున్నాయి. అవి పెద్దగా లెఖ్ఖలోకి రావు- ఆయనకున్న పెద్ద వ్యసనమల్లా



డబ్బు సంపాయించడం....

ఆయన అంచనా ఎప్పుడూ తప్పదు. ఆయన అడుగులు తూచి తూచివేస్తాడు. ఆ అడుగెప్పుడూ తప్పదు.

అలా వేసిన అడుగే తప్పి- ఆయన మనసుని కలచివేసింది.

దానికి కారకుడు రమణారావు.

రమణారావు చాలాకాలం పరాత్పర రావుగారి దగ్గర మేనేజర్‌గా పనిచేసాడు. తన సర్వమూ ధారపోసి అతను యజమానిని సేవించాడు. కొన్నాళ్ళుపోయాక రమణారావుకి స్వంతంగా వ్యాపారం చేసుకోవాలనిపించింది. అలా అనిపించడం అతనికి తప్పుగా తోచలేదు కూడా.

ఆ విషయం అతనో సారి పరాత్పర రావు చెవిన వేసాడు.

"ఇంకా టైముందిగా- ముందుముందు చేద్దువుగానిలే వ్యాపారం" అన్నారు పరాత్పరరావుగారు.

"ఈ రెణ్ణెల్లో మొదలెడదామని మా బావమరిదిని కూడా కలుపుకున్నానండి. అతను దీనికోసం ఉన్న ఉద్యోగంకూడా వదిలేసుకుని వచ్చేసాడు. మీరు 'ఊ' అంటే రెండు నెలల తర్వాత ఉద్యోగం వదిలేస్తానండి" అన్నాడు రమణారావు.

పరాత్పరరావుగారికి కోపం వచ్చింది. అంటే అన్నీ సిద్ధంచేసుకుని తనకి చెప్తున్నాడన్నమాట.

"ఎంత పొగరు వెధవకి- విశ్వాసం కృతజ్ఞత లేవు" అనుకున్నారు

రమణరావుకి ఉద్యోగం మానేసి, వ్యాపారం చేసుకునే హక్కు ఉంది. ఆ హక్కు భారత రాజ్యాంగమే ఇచ్చింది. పరాత్పరరావు కాదుకదా ఆ పరాత్పరుడు కూడా దాన్ని కాదనలేడు. అద్సరే....

కాని మేనేజర్ మేనేజర్లా, బంట్రోతు బంట్రోతులా, గేటు కీపరు గేటు కీపరులా ఉండాలి కాని పైకి ఎగబాగడానికి కుదరదు-

"అవునండీ - ఎవడి పని వాడు చెయ్యాలి. అందరూ పరాత్పరరావులయిపోతే—... అసలదెలా కుదురుతుంది." అన్నది పరాత్పరరావుగారి అభిప్రాయం.

రమణారావు తన అభిప్రాయంచెప్పిన రోజు సాయంత్రం - ఎడ్మినిస్ట్రేషన్‌వాళ్ళు అతన్ని రిలీవ్ చేసేసారు. అకౌంట్స్ డిపార్టుమెంటు వాళ్ళు అతని ఎకౌంట్ సెటిల్ చేసేసారు.

రమణారావు నవ్వుకున్నాడు.

వెంటనే వ్యాపారం మొదలెట్టాడు. పరాత్పరరావుగారి కంపెనీలో పని చేసాడు కాబట్టి ఆయన చేస్తున్న వ్యాపారంలాంటిదే- చిన్న తరహాలు తనూ మొదలెట్టాడు. తనకున్న అనుభవం కూడా ఆ లైన్లోనే కదా!

కాని- రమణారావుకి ఎక్కడికెళ్ళినా చుక్కెదురవుతోంది.

తను ఏ విషయంలోను పరాత్పర రావుకి పోటీకాదని, తాను ఆయనకి సరి తూగనని అతనికి తెలుసు...


రమణారావుకి ఏ కంట్రాక్టు రాకూడదని, దానికోసం ఏమైనా చెయ్యమని పరాత్పరరావుగారు తన కంపెనీ కొత్త మేనేజర్‌కి చెప్పారని తెల్సి- అతను ఆశ్చర్యపోయాడు.

అయన తనతో ఎందుకు పోటీపడుతున్నట్టు? రమణారావుకి ఆశ్చర్యంగా ఉంది.

అలా కొన్ని నెలలు గడిచాక........

రమణారావు ఓ కంట్రాక్టుకోసం





టెండరుపెడితే పోటీగా పరాత్పరరావు కంపెనీ కూడా టెండర్ పెట్టారు.

సరే-

పరాత్పరరావు ఎత్తు వేసాడు.

రమణారావు ఎత్తుకి పైఎత్తు వేసాడు.

టెండర్ గెల్చుకున్నాడు

అదే కారణం పెద్దాయన మనసు పాడై పోడానికి...... పోనీ కంట్రాక్టు వస్తే తనకి మిగిలేది లక్షరూపాయలు... ఆఫ్టరాల్ లక్ష రూపాయలు... రాక పోడంవల్ల పోయేది లక్ష రూపాయలు... ఎ లేకాఫ్ రుపీస్...

అది కాదు ఆయన బాధ.

రమణారావు తన మీద గెలిచాడు!

ఆఫ్టరాల్ రమణారావు- అదే అసలు బాధ.

ఆయనకి మనసు ఉడికిపోయింది. కుతకుత ఉడికిపోయింది.

బాధ పోవాలంటే ఏదైనా చెయ్యాలి. ఏదో ఒక వెధవ పని చెయ్యాలి-

ఏం చెయ్యాలి-

తన ఆంతరంగిక మిత్రుడు రంగా రావుని పిలిచారు. జరిగినదంతా చెప్పారు.

"ఓస్ - దానికే అంత బాధపడితే ఎలా?" అన్నాడు రంగారావు.

"లేదురా- ఓటమిని తట్టుకోలేను. వాడు... దట్ రాస్కెల్..." పళ్ళు పటపట కొరికాడు.

తర్వాత ఇద్దరూ చెరోకాసిని పెగ్గులు స్కాచ్ తాగారు అయినా ఆయన మనసు కుదుట పడలేదు.

మరేంచెయ్యాలి........

ఇలాంటి ఆపత్సమయాలలో ఆదుకుని మనసుని రంజింప చెయ్యడానికి ఆయనకి తెల్సున్న స్త్రీ ఒకామె ఉంది. ఆమె పేరు రజని........

పరాత్పరరావు గారు ఆమెను గెస్టు హౌస్‌కి పిలిపించుకున్నారు. ఆయన

### స్నేహమేరా జీవితం

ఓ పేషెంట్ డాక్టర్ దగ్గరకు వెళ్ళి మందు తీసుకున్నాడు మామూలు ప్రకారం.

"చూడు డాక్టర్! మనిద్దరకీమధ్య ఎంతో కంత స్నేహం కూడా ఉంది కాబట్టి- నీకు డబ్బివ్వటం నాకు అంతగా నచ్చటం లేదు. అందుకే నేను నా విల్లులో నీకూ భాగం ఉండేట్లు రాశాను..." అన్నాడు పేషెంట్.

డాక్టర్ పేషెంట్ భుజం ఆప్యాయంగా తట్టాడు.

"నీ దింత గొప్పమనసని నాకు తెలుసు! అదిసరే- నీకిచ్చిన ప్రిస్క్రిప్షన్ ఓసారి ఇటివ్వు- కొంచెం మార్పు చేయాల్సి ఉంది-"

మనసు ఉల్లాసపరచడానికి ఆమెబహుధా ప్రయత్నించింది.

ఊహూ! అయినా ఉపయోగం లేదు. క్షణక్షణానికి ఆయన మనసులో బాధ పెరిగి పోతోందేతప్ప ఉపశమనం కలగడంలేదు.

ఏంచెయ్యాలి? మరేమిటి చెయ్యాలి?

ఎసిమ్లామో వెళ్ళి నాల్గురోజులుండి రమ్మని కొందరు స్నేహితులు ఆయనకి సలహాచెప్పారు.

ఆయనకా సలహాయే నచ్చలేదు.

ఏమిచెయ్యాలి —ఏదైనా చెయ్యాలి...

ఆరోజు రాత్రి అయన కాలుగాలిన పిల్లిలా అటు, ఇటు తిరుగుతూ నే ఉన్నారు. తిరుగుతూ, తిరుగుతూ కాలేజీలో చదువుకుంటున్న కొడుకు గదిలో కెళ్ళారు.

అయన కొడుక్కి సంగీత మంచే ఇష్టం. అతని దగ్గర దేశీ, విదేశీ సంగీతం కేసెట్లుకొన్ని వందలు ఉన్నాయి.

పరాత్పరరావు గారు ఆ కేసెట్లు ఒక్కోటి చూశారు. కొంత సేపయ్యాక అందులో ఓ కెసెట్ తీసుకుని తన గదిలోకి వెళ్ళిపోయారు.

ఆయన శుభ్రంగా షవర్ కింద స్నానం చేసారు. వళ్ళంతా పౌడర్ అద్దుకున్నారు. ఉడుకులాం రాసుకున్నారు. పాము కుబుసం లాంటి తెల్ల పంచె లుంగీలా కట్టుకున్నారు. పాము చర్మంలా ఉన్న పట్టుచొక్కా తొడుక్కున్నారు. గుండెలకిందుగా వేలాడేటట్టు మెడలో బంగారపు గొలుసు వేసుకున్నారు. ముత్యం, పగడం, గోమేధుకం రాళ్ళు పొదిగిన ఉంగరాలు వేళ్ళకి పెట్టుకున్నారు.

గదిలో ఏ. సి. ఆన్ చేసి పెద్ద సింహాసనం లాంటి కుర్చీలో కూర్చున్నారు. కేసెట్ తిరగడం మొదలెట్టింది. పాటలువస్తున్నాయి. ఆయన కళ్ళుమూసుకుని వింటున్నాడు.

ఆయనకి ఆనందంగా ఉంది.

ఆహ్లాదంగా ఉంది.

కళ్ళ మీదికి మత్తు వచ్చేస్తోంది.

రంగారావుకి ఫోన్ చేసి రంగా! నా మనసు ఇప్పుడు హాయిగా వుందిరా - పాటలు వింటున్నాను. ఎంత హాయిగా ఉన్నాయనుకున్నావ్. ఇపుడు నా మనసులో రవ్వంతకూడా బాధ లేదు. అయాం హాపీఎగైన్. "అని ఫోన్పెట్టేసారు.

కేసెట్ తిరుగుతోంది.

పాటలు వస్తున్నాయి.

అవి విప్లవ గీతాలు, పోరాటాల పాటలు.........




## శ్రీ తారారామాంజనేయ సంవాదము

శ్రీ పంబరామ పంతుల లింగమూర్తి గురుమూర్తి ప్రణీతము

(శ్రీ వజ్ఝల నారాయణ శాస్త్రిలవారి టీకా తాత్పర్యసహిత విశేషవ్యాఖ్యలతో)

ఇందులో :

సర్వాత్మ భావనము- వైరాగ్య స్వరూపము-చతుర్వింశతితత్త్వము- పరమాత్మ స్వప్రకాశత్వము-ఓంకార స్వరూపాది నిరూపణలు-వర్ణాశ్రమధర్మ వివేచనము- శ్రీ రామ మంత్ర మహత్మ్యము-శ్రీ రామచంద్ర దర్శనా సౌలభ్యసూత్ర యోగము-యోగ భేదములు-అభ్యాస నియమములు- ఖేచరాదిముద్రలు-దశవిధ ప్రణవనాదములు-ఈశ్వరుని విరాట్స్వరూపము-జీవబ్రహ్మైక్య విచారము-నైమిత్తిక ప్రళయ స్వరూపము మొదలగునవి సవివరణములుగా పొందుపరచబడినవి.

శ్రీ వేదం వేంకటరాయ శాస్త్రిగారి సుదీర్ఘ పీఠిక-శ్రీబాపుగారి త్రివర్ణ ముఖ పత్రం అమూల్య అలంకారాలు! అందమైన ప్లాస్టిక్ కవరుతో

వెల రూ. 50-00

ఎం.ఓ. ద్వారా రు. 45-00 లు పంపినవారికి మిగతా రు. 5-00 లకే వి.పి.పి. ద్వారా పంపబడుతుంది.

శ్రీ అరుణా బుక్ హౌస్

నెం-103 నారాయణమొదలి వీధి మద్రాసు 600 079



